Yesterday Asked Questions:

౯. LGBTQ(lesbian,Gay, Bi-lingual, Transgender,Qweer) ల మధ్య స్వలింగ సంపర్కం నేరమని చెప్పే భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్ 377 చెల్లదంటూ సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ధర్మాసనం ?

ఎ)జస్టిస్ దీపక్ మిశ్రా CJI, జస్టిస్ ఖన్విల్కర్

బి)జస్టిస్ నారిమన్,జస్టిస్ చంద్రచూడ్

సి) జస్టిస్ ఇందు మల్హోత్రా

డి)పై వారందరూ

(10) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ)గా ఎవరు నియమితులయ్యారు?

ఎ) అన్షులా కాంత్

బి) అమలా కాంత్

సి)అన్షులా భరద్వాజ్

డి)అరుంధతీ భరద్వాజ్

Today's Current Affairs:

దీపావళి పండుగ సందర్భంగా The UN postal agency ప్రత్యేక స్టాంపులను జారీ:




దీపావళి పండుగ సందర్భంగా The UN postal agency న్యూయార్క్‌లో వచ్చే నెలలో ప్రత్యేక స్టాంపులను జారీ చేస్తుంది. The sheet in the denomination of USD 1.15 contains ten stamps and tabs featuring festive lights and the symbolic lamps known as 'diyas'.

The background of the sheet features the United Nations Headquarters building illuminated with the message of "Happy Diwali" to celebrate the spirit of the festival.

- India's Permanent Representative to the UN: Syed Akbaruddin

Commerce and Industry Minister Suresh Prabhu has proposed to double bilateral trade with Iran in the next five years from the current level of 13.8 billion dollars.

## జాతీయ బాలల అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం:

ఈ ఏడాది బాలల జాతీయ పురస్కారాల కోసం... వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభాపాటవాలు చూపిన వారి నుంచి దరఖాస్తులను కేంద్ర మహిళా-శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ(Ministry of Women and Child Development) ఆహ్వానిస్తోంది. కళలు, క్రీడలు, సంస్కృతి, సామాజిక సేవ, సృజన వంటి అంశాల్లో పటిమతో పాటు- సమయోచితంగా స్పందించి ఇతరుల ప్రాణాలు కాపాడిన సాహస బాలలకు భారత రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు ప్రదానం చేస్తారు. ఈ నెలాఖరులోగా అభ్యర్థనలు పంపవచ్చు. Recipients of the National Child Awards receive a medal, certificate and citation as well as a cash prize of 1 lakh rupees and book vouchers worth 10 thousand rupees. The last date to submit nominations is 30th of this month. The Ministry has also launched a logo design contest for the awards.

## ఈజిప్టులో 75 మందికి మరణశిక్ష




కైరో: దేశాధ్యక్షుడి తొలగింపునకు సంబంధించి 2013లో ఈజిప్టులో బైఠాయింపు దీక్ష చేపట్టినందుకు గానూ 75 మందికి మరణశిక్ష, 47 మందికి యావజ్జీవ కారాగారవాసం విధిస్తూ న్యాయస్థానం శనివారం (Sep 8th) తీర్పు వెలువరించింది. 'ముస్లిం బ్రదర్‌హుడ్' సంస్థ అగ్రనేత మహమ్మద్ మోర్సి 2012లో ఈజిప్టులో తొలిసారిగా స్వేచ్ఛగా ఎన్నికైన అధ్యక్షునిగా గుర్తింపు పొందారు.

ఏడాది తర్వాత ఆయన్ని సైన్యం తొలగించింది. దానికి అప్పటి సైన్యాధిపతి అబ్దెల్ ఫతహ్ అల్ సిసీ నేతృత్వం వహించారు. నిరసనల్ని భగ్నం చేసే క్రమంలో భద్రత బలగాల చేతిలో 600 మంది చనిపోగా.. 739 మందిపై హత్యా నేరం..ఆస్తుల విధ్వంసం వంటి అభియోగాలతో కేసులు నమోదయ్యాయి. యావజ్జీవ శిక్ష పడినవారిలో బ్రదర్‌హుడ్ అధిపతి మహ్మద్ బడే కూడా ఉన్నారు.

vyoma.net

## సెంట్రల్ బ్యాంక్ హైదరాబాద్ ప్రధాన శాఖకు వందేళ్లు:

ఈ నెల 10న ఘనంగా శతాబ్ది ఉత్సవాలు

బ్యాంకింగ్ రంగంలో అగ్రగామిగా ఉన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ప్రధాన శాఖ వందేళ్ల ప్రస్థానానికి చేరుకుంది. బ్యాంకింగ్ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నాటి నిజాం కాలం నుంచి నేటి వరకు ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సెంట్రల్ బ్యాంక్ హైదరాబద్ ప్రధాన శాఖ శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమైంది.

- 1918 సొరాబ్జీ పోచాన్‌వాలా ఏర్పాటు
- దక్షిణ భారతదేశంలో ప్రారంభమైన మొట్టమొదటి స్వదేశీ బ్యాంక్ శాఖ.
- నిజాం కాలంలో మహిళల కోసం ప్రత్యేకంగా 'పరదా నశీన్' ఏర్పాటు చేసిన మొదటి శాఖ కూడా ఇదే

ISSF World Championship in Changwon, South Korea ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్ల జోరు కొనసాగుతోంది. శనివారం జరిగిన పోటీల్లో అంకుర్ మిట్టల్ పురుషుల డబుల్ ట్రాప్ ఈవెంట్‌లో రెండు పతకాలు సాధించాడు. వ్యక్తిగత ఈవెంట్‌లో బంగారు పతకం, టీమ్ ఈవెంట్‌లో కాంస్యంతో సత్తా చాటుకున్నాడు. ఫైనల్లో అంకుర్ మిట్టల్, ఇయాంగ్ యంగ్ (చైనా) 140 పాయింట్లతో సమఉజ్జీగా నిలిచారు. అయితే షూట్ ఆఫ్‌లో అంకుర్ 4 పాయింట్లు... ఇయాంగ్ యంగ్ 3 పాయింట్లు సాధించారు. దాంతో అంకుర్‌కు స్వర్ణం... ఇయాంగ్ యంగ్‌కు రజతం ఖాయ మయ్యాయి.టీమ్ ఈవెంట్‌లో అంకుర్, అసబ్, శార్దూల్‌లతో కూడిన భారత జట్టు 409 పాయింట్లతో కాంస్యం నెగ్గింది. ఇటలీ జట్టుకు (411) స్వర్ణం, చైనా బృందం (410) రజతం గెలుపొందాయి.

## సెరెనాను ఓడించి తొలి గ్రాండ్‌స్లామ్ గెలిచిన ఒసాకా:

యూఎస్ ఓపెన్‌లో జపనీస్ క్రీడాకారిణి చరిత్ర సృష్టించింది. మహిళల సింగిల్స్ ఫైనల్‌లో అమెరికా టెన్నిస్ దిగ్గజం సెరెనా విలియమ్స్‌ను ఓడించి టైటిల్ విజేతగా అవతరించింది. 6-2,6-4 తేడాతో వరుస సెట్లలో ప్రత్యర్థిని మట్టికలిపించింది. ఈ విజయంతో గ్రాండ్‌స్లామ్ గెలిచిన తొలి జపనీస్ మహిళగా రికార్డు సృష్టించింది.

ఆరుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన సెరెనా విలియమ్స్‌పై.. తొలి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడుతున్న ఒసాకా సునాయస విజయాన్ని నమోదు చేసింది. తొలి సెట్‌ను 6-2తో చేజిక్కించుకుంది. అయితే రెండో సెట్‌లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 24 గ్రాండ్‌స్లామ్ టైటిల్ తో మార్గరేట్ టాప్ లో ఉన్నది.

Assam government has made Asian Games medalist Hima Das as the Sports Ambassador of the state. He also handed over a cheque of 1.6 crore rupees to Hima. Hima won 3 medals in recently concluded Asian Games.

ఆసియాలోనే అతిపెద్దదైన ఏరో ఇండియా షో బెంగళూరులోనే: ఏటా బెంగళూరులో నిర్వహించే విమాన ప్రదర్శనలో ఏ మార్పు ఉండబోదని రక్షణ శాఖ శనివారం తెలిపింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 20-24 మ ధ్య బెంగళూరులోనే విమాన ప్రదర్శన నిర్వహిస్తామన్నది. లక్నోలో ఎయిరో ఇండియా-2019 ప్రదర్శన ను నిర్వహించాలని గత నెల 11న రక్షణ మంత్రిని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కోరారు.1996 నుంచి రెండేళ్లకోసారి బెంగళూరులో జరుగుతున్న ఈ విమానాల పండుగలో ప్రపంచం నలుమూలల నుంచి ప్రసిద్ధ వైమానిక సంస్థలు పాల్గొంటాయి.

ఆసియా పసిఫిక్ మాస్టర్స్ గేమ్స్‌లో తెలుగు క్రీడాకారుల జోరు కొనసాగుతోంది.  తెలంగాణ స్విమ్మర్ నరేందర్ గౌడ్  మలేసియాలోని పెనాంగ్‌లో జరుగుతున్న ఈ అంతర్జాతీయ టోర్నీలో పురుషుల 800 మీటర్ల ఫ్రీస్టయిల్ ఈవెంట్లో రెండోస్థానంలో నిలిచి రజత పతకం అందుకున్నాడు.

యాక్సిస్ బ్యాంక్ కొత్త సీఈవో, ఎండీగా అమితాబ్ చౌదరిని మూడేళ్ల పాటు నియమిస్తున్నట్టు యాక్సిస్ బ్యాంక్ ప్రకటించింది

Hollywood actor Burt Reynolds passes away:Hollywood actor Burt Reynolds died in the US yesterday. He was 82. The actor, who was a huge box office attraction in the 1970s, passed away in a Florida hospital.

కొండవీటి ఎత్తిపోతల పథకం పూర్తి:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని వరదల నుంచి ర క్షించేందుకు నిర్మించిన కొండవీటివాగు ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయిందని జలవనరుల శాఖ ముఖ్య ఇంజనీర్ ఎం వెంకటేశ్వర రావు సెప్టెంబర్ 8న వెల్లడించారు.గుంటూరు జిల్లాలోని ఉండవల్లిలో కృష్ణా కరకట్ట వద్ద నిర్మించిన సెప్టెంబర్ 10న ప్రారంభించనున్నారు. దాదాపు 222 కోట్ల

రూపాయలతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టు పనులను 2017 జనవరి 1న ప్రారంభించారు.ఇందులో 5 వేల క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయగల మొత్తం 16 పంపులు, 16 మోటార్లతో పాటు సర్‌ప్లస్ ఎస్కేప్ రెగ్యులేటర్, 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించారు. మొత్తం 100 సంవత్సరాల లెక్కలు పరిశీలించి కొండవీటి వాగుపై గరిష్ట వరదను 16,240 క్యూసెక్కులుగా సీఆర్‌డీఏ (క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ) లెక్కకట్టింది.

అమరావతికి ఎగువ ప్రాంతంలో గుంటూరులోని లామ్ వద్ద ప్రారంభమయ్యే ఈ వాగు మేడికొండూరు, తాడికొండ, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో 29.5 కిలోమీటర్లు ప్రవహించి కృష్ణానదిలో కలుస్తుంది. కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజీ ఎగువన వరదలు వచ్చినప్పుడు కొండవీటి వాగు ద్వారా వచ్చే వరదను మళ్లించడానికి ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు.

**ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోబోటిక్ కేంద్రాలు:** ఆంధ్రప్రదేశ్‌లో యువపారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి రాష్ట్రాన్ని ఇన్నోవేషన్ వ్యాలీగా తీర్చిదిద్దడానికి త్వరలోనే మూడు రోబోటిక్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం లో వీటిని ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో విన్నో పాత్ర సెప్టెంబర్ 8న తెలిపారు. విద్యార్థులను ఇందులో భాగస్వాములుగా చేసి వారిలో నైపుణ్యతను అభివృద్ధి చేయడానికి సెప్టెంబర్ 10న గేమింగ్ ఏకథాన్, 17న ఫిన్‌టెక్ ఏకథాన్, అక్టోబర్‌లో స్మార్ట్‌సిటీస్ ఏకథాన్‌ను నిర్వహించనున్నారు. కొత్త ఆవిష్కరణల చేసేలా విద్యార్థుల ఆలోచన విధానాన్ని మార్చడం, వారిని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం ఈ రోబోటిక్ కేంద్రాల ముఖ్య ఉద్దేశం.

**నాగ్‌పూర్‌లో స్క్రబ్ టైఫస్ విషజ్వరం:**ఓరియెన్షియో ట్సుట్సుగముసి అనే బ్యాక్టీరియా కారణంగా సంక్రమించే స్క్రబ్ టైఫస్ లేదా బుష్ టైఫస్ వ్యాధి కారణంగా నాగ్‌పూర్‌లో 15 మంది మరణించారు. మరో 90 మందికి ఇది సోకిందని స్థానిక మెడికల్ కాలేజ్ ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. జ్వరం, తల నొప్పి, శరీరంపై దద్దుర్లు, ఒళ్లు నొప్పులు ఈ వ్యాధి లక్షణాలు. శరీరంపై తిరగాడే లార్వల్ మైట్ (ఒక రకం కీటకం) కాటు ద్వారా ఓరియెన్షియో ట్సుట్సుగముసి అనే బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. నాగ్‌పూర్,మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లోని సరిహద్దు గ్రామాల్లో

ఇది వ్యాపించింది. 2018 మే, జూన్ నెలల్లో కేరళలో విజృంభించిన నిఫా వైరస్ కారణంగా కూడా పదుల సంఖ్యలో మరణించారు.

Today's Questions:

1. భారత్-అమెరికా ఇరు దేశాల విదేశాంగ, రక్షణ శాఖల మధ్య జరిగిన ఒప్పందం ఏది?

1)కాసా కామ్ అగ్రిమెంట్

2)సెక్యూరిటీ అగ్రిమెంట్

3)కమ్యూనికేషన్స్ & కంపాటిబిలిటీ అగ్రిమెంట్

4)కామ్ కాసా అగ్రిమెంట్

2. ఉపరాష్ట్రపతి పదవిలో వెంకయ్యనాయుడు ఏడాది పూర్తి చేసిన సందర్భంగా ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆవిష్కరించిన సచిత్ర సంక్షిప్త సంకలనం?

1."మూవింగ్ ఆన్.... మూవింగ్ ఫార్వర్డ్ " :ఎ ఇయర్ ఇన్ ఆఫీస్

2.మూవింగ్ ఆన్..... మూవీంగ్ ఆఫ్

3.ఎ బ్రీఫ్ స్టోరీ ఆఫ్ మై ఎక్స్పిరియెన్స్

4.మూవీంగ్ టు ఇండియా